
క్లుప్తంగా

చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న చెన్నకేశవస్వామి దేవస్థాన ధర్మకర్త రాఘవరెడ్డి

హనుమంతునిపాడు: చిన్న గొల్లపల్లి గ్రామం నాగులేటి ఒడ్డున వెలసిన లక్ష్మీ చెన్నకేశ్వస్వామికి ఎమ్మెల్యే బుర్రా మధు సూదన్ యాదవ్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చెన్నకేశ్వ స్వామి దేవస్థానం ధర్మకర్త సానికొమ్ము రాఘవరెడ్డి ఎమ్మెల్యేబుర్రా మధుసూదన్ యాదవ్‌కు, ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డిలను సన్మానించారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి



ఎమ్మెల్యే బుర్రా, ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న చైర్మన్ గఫార్, మసీద్ కమిటీ నాయకులు

కనిగిరి రూరల్: పట్టణంలోని ఎన్జీఓ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ముస్లింలకు ప్రత్యేకంగా ఖబరస్తాన్(స్మశాన వాటిక)కు స్థలం కేటాయించాలని అబుబకర్ మసీద్ కమిటీ, ముస్లిం నాయకులు శనివారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు, ఆర్డీఓ టి.అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం కనిగిరి పామూరు రోడ్డులో ఉన్న ఈద్గా, ఖబరస్తాన్‌కు మూడు కి.మీల దూరం వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఎన్జీవో కాలనీ, ఇందిరా కాలనీ, 1,2 వార్డుల పరిధిలో సుమారు 4 నుంచి 5 వేల మంది ముస్లింల జనాభా ఉన్నారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే..తక్షణం సమస్యపై దృష్టి సారించి, పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ వార్డు సభ్యుడు ఎస్‌కే షరీఫ్, టెలికాం అడ్వయిజరీ కమిటీ మెంబర్ జానీ, మసీద్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



రైతులకు మినరల్ మిక్చర్ అందజేస్తున్న జేడీ

జరుగుమల్లి(సింగరాయకొండ): సీజనల్ వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ జేడీ కె.బేబిరాణి అన్నారు. జరుగుమల్లి మండలం చిర్రికూరపాడు ఆర్‌బీకేలో శనివారం పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో ఆమె పశుపోషకులకు పలు సూచనలు చేశారు. జేడీ మాట్లాడుతూ అకాల వర్షాల సమయంలో పిడుగులు పడే అవకాశం ఉందని కావున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వేసవిలో చల్లని ప్రదేశంలో పశువులు ఉండేలా చూడాలన్నారు. వేసవిలో పశువులకు, జీవాలకు చాలినంత నీటిని తాగించాలన్నారు. జగనన్న పాల వెల్లువ కేంద్రాల్లో పాలుపోసి ఆదాయం పొందాలని సూచించారు. పశువులు, జీవాలను పొదుపు సంఘాల ద్వారా రాయితీపై పొందవచ్చన్నారు. రైతులకు మినరల్ మిక్చర్, టానిక్ అందజేశారు. పశువైద్యాధికారి ఎం అరుణ, ఏహెచ్‌ఏ ఎన్ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో సత్తా



గురువాజీపేటలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న ఉపాధ్యాయులు



ఉత్తమ ఫలితాలు సాధించిన మొగళ్లూరు జెడ్పీ హైస్కూలు విద్యార్థులు

కనిగిరి రూరల్: మండలంలోని 14 ఉన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 777 మంది పరీక్షలు రాయగా, అందులో 591 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జె.ప్రసాద్‌రావు తెలిపారు. మండలంలోని 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మోడల్ స్కూల్‌లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థి ఏ మణికంఠను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పాఠశాల కమిటీ అభినందించారు. గురువాజీ పేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 41 మంది పరీక్షలు రాయగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈమేరకు హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉత్తీర్ణతలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి స్వీట్లు తినిపించారు.

పీసీపల్లి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. మండల పరిధిలోని నేరేడుపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు రావడం ఆనందంగా ఉందన్నారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): పదో తరగతి ఫలితాల్లో మండలంలో 62.76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీకి చెందిన 341 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 214 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ జె.ప్రసాదరావు తెలిపారు. సి.నాగులవరం పాఠశాలలో అత్యధికంగా 82.05 శాతం ఉత్తీర్ణులు కాగా..అరివేములలో అతి తక్కువగా 21.43 శాతం ఉత్తీర్ణులయ్యారు.

హనుమంతునిపాడు: పదో తరగతి ఫలితాల్లో మండలంలో 92.70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ జి.పెద్దిరాజు తెలిపారు. మండలంలో 304 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 282 మంది ఉత్తీర్ణులయ్యారు. పెద్దగొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 10 విద్యార్థులు పరీక్షలు రాయగా 10 మంది ఉత్తీర్ణులయ్యారు. చిన్నమువ్వపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు.

పామూరు: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభచాటిన విద్యార్థులను ఎంఈఓ ఆర్.రవీంద్రనాథ్, హెచ్ఎం దేవిరెడ్డి రామిరెడ్డి, సీహెచ్ జయరామిరెడ్డి, షేక్.జిలానీబాషలు అభినందించారు.

వెలిగండ్ల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు విజయఢంకా మోగించారు. మండలంలో 367 మంది పది పరీక్షలకు హాజరుకాగా 329 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ దాను ప్రసాద్ తెలిపారు. మండలంలోని మొగళ్లూరు జెడ్పీ హైస్కూల్‌లో 82 మందికి 75 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇమ్మడిచెరువు జెడ్పీహైస్కూల్‌లో 39 మందికి 37 మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూరిబా పాఠశాలలో 34 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించారు. వెలిగండ్ల జెడ్పీ హైస్కూల్‌లో 125 మందికి 109 మంది ఉత్తీర్ణత సాధించారు. గుడిపాటిపల్లి కేపీఎం హైస్కూల్‌లో 24 మందికి 18 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓ దాను ప్రసాద్, ఎంపీడీఓ టి.సుకుమార్ , సీఎంఓ రాజాల కొండారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

కొండపి: మండలంలో 586 మంది విద్యార్థులు పది తరగతి పరీక్షలు రాయగా 504 మంది ఉత్తీర్ణులు కాగా 82 మంది విద్యార్థులు ఫెయిలైనట్లు ఎంఈఓ సురేఖ తెలిపారు. గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించగా కొండపి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు అందుకు భిన్నంగా అత్యధికంగా 38 మంది పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు.

పొన్నలూరు: పదోతరగతి ఫలితాల్లో పొన్నలూరు మండలంలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. మండలంలో మొత్తం 359 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 181 మంది ఉత్తీర్ణత పొంది 46 శాతం సాధించారు. పొన్నలూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారు. పొన్నలూరు జెడ్పీ పాఠశాల విద్యార్థులు 63 మంది పరీక్షలు రాయగా 24 మంది, విప్పగుంట 80 మందికి గాను 42 మంది, చెరుకుకొమ్ము పాలెం 53 మందికి 15 మంది, చెన్నిపాడు 31 మందికి 16 మంది, ముండ్లమూరివారిపాలెం 24 మందికి 13 మంది, ముప్పాళ్ల 25 మందికి 10 మంది, అలాగే మాలపాడు కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 37 మందికి 20 మంది, చెరుకుకొమ్ముపాలెం శుభోదయ ఉన్నత పాఠశాల విద్యార్థులు 24 మందికి 20 మంది, కె.అగ్రహారం విద్యానికేతన్ విద్యార్థులు 15 మందికి 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలకు, విద్యార్థులకు ఎంఈఓ రవిచంద్రబాబు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలంలోని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించారని ఎంఈఓ బి.నాగేంద్రవదన్ తెలిపారు. కామేపల్లి ఉన్నత పాఠశాలలో 99 మందికి 63 మంది ఉత్తీర్ణత కాగా 64 శాతం , పచ్చవ ఉన్నత పాఠశాలలో 41 మందికి 29 మంది ఉత్తీర్ణత కాగా 71 శాతం, చిర్రికూరపాడు ఉన్నత పాఠశాలలో 52 మంది విద్యార్థులకు 43 మంది ఉత్తీర్ణత సాధించగా 83 శాతం, జరుగుమల్లి ఉన్నత పాఠశాలలో 63 మందికి 56 మంది ఉత్తీర్ణత సాధించగా 89 శాతం, కె. బిట్రగుంట ఉన్నత పాఠశాలలో 37 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించగా 78 శాతం, కె బిట్రగుంట కేజీబీవీ పాఠశాలలో 36 మందికి 34 మంది ఉత్తీర్ణత సాధించగా 94 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సింగరాయకొండ: పదో తరగతి ఫలితాల్లో మండలంలో గురుకుల పాఠశాల విద్యార్థులు 91 శాతం ఉత్తీర్ణత సాధించగా.. పాత సింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యల్పంగా 18 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బి.శివన్నారాయణ తెలిపారు. మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 59 మంది విద్యార్థులకు 24 మంది ఉత్తీర్ణత సాధించగా 41 శాతం, పాకల జెడ్పీహెచ్ఎస్ లో 82 మంది విద్యార్థులకు 55 మంది ఉత్తీర్ణత సాధించగా 67 శాతం, ఊళ్లపాలెం జెడ్పీహెచ్ఎస్‌లో 74 మందికి 41 మంది ఉత్తీర్ణత సాధించగా 55 శాతం, స్థానిక జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 89 మంది విద్యార్థినులకు 55 మంది ఉత్తీర్ణత సాధించగా 62 శాతం, పాత సింగరాయకొండ జెడ్పీహెచ్ఎస్‌లో 11 మందికి ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 18 శాతం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 81 మందికి 74 మంది ఉత్తీర్ణతతో 91 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన వివరించారు.

మద్దిపాడు: మండలంలోని 5 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలోని 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల నుంచి 357 మంది పరీక్ష రాయగా 220 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

టంగుటూరు: మండలంలో 404 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. వీరిలో 282 మంది ఉత్తీర్ణులు కాగా 122 మంది ఫెయిల్ అయినట్లు ఎంఈఓ చెంచువ్వన్నయ్య తెలిపారు.

పనులు త్వరగా పూర్తి చేయండి

● వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



మురుగుకాల్వ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న వరికూటి

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ రేగలకుంట చెరువుకు వెళ్లే ప్రధాన మురుగు కాల్వ పనులు త్వరగా పూర్తి చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. రేగలకుంట మురుగుకాల్వ అభివృద్ధి పనులను శనివారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు వరికూటితో మాట్లాడుతూ కాల్వ నిర్మాణ పనులలో తీవ్ర జాప్యం జరుగుతుందని, కొంత మంది పనిగట్టుకుని కాల్వ నిర్మాణ పనులు రాజకీయం చేస్తున్నారన్నారు. దీంతో మురుగు నీరు నిల్వ ఉండటంతో చుట్టుపక్కల ప్రాంతాలల్లోని బోర్లు, బావులలో మురుగునీరు ఊరుతుందని, పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. దీంతో వరికూటి వెంటనే స్పందించి ఎంపీడీఓ షేక్ జమీ ఉల్లా, పంచాయతీరాజ్ ఏఈ శ్రీహరితో ఫోన్‌లో మాట్లాడి మురుగు కాల్వ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ముక్కుపూడి సత్యన్నారాయణ, జి. శ్రీహరిరెడ్డి, షేక్ నియాజ్, రావినూతల అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా విగ్రహ ప్రతిష్ట



రామలింగాపురంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

వెలిగండ్ల: మండలంలోని రామలింగాపురం కోదండరామస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం కనుల పండుగగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని వెదుళ్లచెరువులో ఈశ్వరి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ముఖ్యఅతిథిపాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, వైఎస్సార్ టీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల తిరుపతిరెడ్డి, ప్రముఖ వైద్యులు పెరుగు మురళీకృష్ణ, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, బీసీ సెల్ అధ్యక్షుడు యెలికె రమణయ్య, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు,సర్పంచ్ గజ్జల నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె. వెంకట్రామయ్య, చెన్నకృష్ణ, యెలికె నారాయణ, కీసరి రామిరెడ్డి, గిద్దా బ్రహ్మయ్యలు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోండి

సీఎస్‌పురం(పీసీపల్లి): ఇంటర్ ఫెయిలైన విద్యార్థులు ప్రత్యేక రెసిడెన్షియల్ కోచింగ్ సెంటర్‌లను వినియోగించుకోవాలని ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ కోరారు. మండలంలోని అనికాలపల్లిలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆమె మాట్లాడారు. బాలికలు, బాలురకు వేరు వేరుగా ప్రత్యేక కోచింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కోచింగ్ సెంటర్‌లో ఉచిత భోజన వసతి కల్పించి లెక్చరర్లచే వినూత్న పద్ధతిలో విద్యాబోధన చేస్తామన్నారు.

గంగమ్మ తిరునాళ్ల ప్రారంభం

పీసీపల్లి: మండల పరిధిలోని వెంగళాపురంలో పాలేటి ఒడ్డున వెలసిన పాలేటి గంగమ్మ తిరునాళ్ల శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పూజలు చేశారు. ఉత్సవాలను తిలకించడానికి గ్రామంలోని ప్రజలు భారీగా తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు.

8 నుంచి వేసవి శిక్షణ తరగతులు

సీఎస్‌పురం(పీసీపల్లి): గ్రంథాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 11 వరకు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్న శిక్షణలో కథలు చెప్పడం, పుస్తకాలు చదవడం, పుస్తక సమీక్ష, స్పోకెన్ ఇంగ్లిష్, పెయింటింగ్ తదితర రంగాల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఈ అంశాల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

1007 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం జరిగిన వేలంలో 1007 పొగాకు బేళ్లు కొనుగోలు చేశారు. టంగుటూరు, సాదువారిపాలెం, జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామాలకి చెందిన రైతులు 1038 బేళ్లను వేలానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 200 కాగా, కనిష్ట ధర రూ. 160 పలకగా, సరాసరి రూ. 197.07 ధర పలికింది. వేలంలో మొత్తం 21 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

కొండపి: ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ ఎల్ బ్రహ్మయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పని అడిగిన ప్రతి కూలికి పని కల్పించాలని సూచించారు. ఏపీఓ మహాలక్ష్మి, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఉరుములు, మెరుపులతో వర్షం



బొప్పాయి చేలో నిలిచిన వర్షం నీరు

మద్దిపాడు: మండలంలో శుక్రవారం రాత్రి ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. దీంతో 10 గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఇనిగంట సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో 40 ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయి. కూచిపూడి, మద్దిపూడి. గంగపాలెం, రావిళ్ల వారిపాలెం, వల్లాయపాలెం , ఇనిగుంట, చిమట, గుండ్లసముద్రం, శివరాయునిపేట తదితర గ్రామాలల్లో కుండపోత వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు గ్రామాలల్లో విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. పంట చేలల్లో వర్షం నీరు నిలిచింది. కల్లాలల్లో ఉన్న మిర్చి తడిచిపోకుండ రైతులు ముందస్తు జాగ్రత్తగా పరదా పట్టలు కప్పారు.

హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ

సింగరాయకొండ: ద్విచక్రవాహనదారుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవాలని సీఐ దాచేపల్లి రంగనాథ్ వాహనదారులకు సూచించారు. స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్‌లో శనివారం సాయంత్రం నో యాక్సిడెంట్ డే సందర్భంగా హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరిస్తామని వాహనదారుల చేత ప్రమాణం చేయించారు. ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా, ఏఎస్సై షేక్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

అర్హులందరికీ త్వరలో భూ పంపిణీ

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా, ఆర్డీఓ అజయ్‌కుమార్

కనిగిరి రూరల్: అర్హులందరికీ భూ పంపిణీ చేసేందుకు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ ఆఫీసులో శనివారం ఆరు మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు నెలల్లో భూ పంపిణీ చేసేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ అనాధీన భూముల, ఏడబ్ల్యూ భూముల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ముందుగా గ్రామాల్లో క్లియరెన్స్‌గా ఉన్న జాబితాను సిద్ధం చేసి, అర్హుల జాబితాలను తయారు చేయాలన్నారు. ఆర్డీఓ టి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆరు మండలాల్లో సుమారు 300 ఎకరాల భూములను గుర్తించినట్లు చెప్పారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ ఎకరా నుంచి 2 ఎకరాల వరకు భూ పంపిణీ చేసేందుకు గ్రామసభల ద్వారా జాబితా సిద్ధం చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, రామన తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, జి.బొట్రారెడ్డి, న్యాయవాది ఎం సుబ్రహ్మణ్యం, ఆరు మండలాల తహసీల్దార్‌లు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా కోదండరాముని కల్యాణోత్సవం



కోదండరామస్వామి కల్యాణోత్సవం

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెం కోదండరామస్వామి దేవస్థానంలో ఈ నెల 2వ తేదీ నుంచి జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. పులగం నారాయణరావు, చంద్రకళ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం వాహనాన్ని పూలతో అలంకరించి రథోత్సవం నిర్వహించారు. పాకనాటి సుబ్బారెడ్డి, కావూరి ప్రభాకరరెడ్డి, గొరవపు అంకమ్మరెడ్డి, ములుగు జాలిరెడ్డి పాల్గొన్నారు.



